# ఉప కారాగారంలో గాంధీ విగ్రహావిష్కరణ

రేపల్లె అర్బన్,న్యూస్‌టుడే : గాంధీ జయంతినిపురస్కరించుకొని బుధవారం స్థానిక ఉపకారాగారంలో బుధవారం ఖైదీలసంక్షేమ దినోత్సవాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా వేజెళ్ల ఆనందరావు జ్ఞాపకార్థం ఆయన కుటుంబసభ్యులు సుబ్బారావు, అరవింద్ ఆర్థిక సహాయంతో ఏర్పాటు చేసిన గాంధీ విగ్రహాన్ని సీనియర్ సివిల్‌జడ్జి ఆర్‌జే విశ్వనాథం ఆవిష్కరించారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో న్యాయమూర్తితో పాటు పలువురు వక్తలు మాట్లాడారు. ప్రభుత్వ వైద్యశాల వైద్యురాలు ఉషారాణి, ఎంపీపీ సభ్యులు వేజెళ్ల ప్రకాశరావు, వీరబసవశంకరరావు, రాజేంద్రప్రసాద్, ఎస్సై బ్రహ్మం, ఆర్టీసీ డిపో మేనేజరు శివరాం, జైలు సూపరింటెండెంట్ లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.



మహాత్మాగాంధీ విగ్రహానికి నివాళులర్పిస్తున్న న్యాయమూర్తి, అధికారులు

02-10-2013 ఈనాడు

# ద్వేషాలు వీడి ప్రేమతో జీవించాలి



గాంధీ విగ్రహానికి నివాళులర్పిస్తున్న సర్పంచ్ డి.శ్రీదేవి తదితరులు

రేపల్లె రూరల్, న్యూస్‌లైన్: ఖైదీలు కక్షలు, ద్వేషాలు వీడి ప్రేమతో జీవించాలని సీనియర్ సివిల్ జడ్జి ఆర్‌జే విశ్వనాథం చెప్పారు. గాంధీ జయంతిని పురస్కరించుకుని బుధవారం సబ్‌జైల్లో ఖైదీల సంక్షేమ దినోత్సవం నిర్వహించారు. అనంతరం వేజళ్ళ ఆనందరావు జ్ఞాపకార్థం ఆయన కుటుంబ సభ్యులు జైల్లో ఏర్పాటుచేసిన గాంధీ విగ్రహాన్ని ఆవిష్కరించారు. జైల్ సూపరిండెంట్ లక్ష్మీనారాయణ, ఎస్‌ఐ ఏవీ బ్రహ్మం, ప్రభుత్వ వైద్యశాల సూపరిండెంట్ డాక్టర్ ఎ.ఉషారాణి, ఆర్టీసీ డీఎం సుబ్రహ్మణ్య శివరామ్, ఎంపీపీ ఉపాధ్యక్షుడు డాక్టర్ వి.ప్రకాశరావు, రాజేంద్రప్రసాద్, రత్నాకరబాబు, బాపారావు తదితరులు పాల్గొన్నారు.

సాక్షి

మన రేపల్లె